



# ఉపాకర్మ (వేదారంభము)



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం! ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే !!

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ! విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మేసదా !!

జ్ఞానానంద మయం దేవం నిర్మలస్ఫటికాకృతిం ! ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే !!





ఉపాకర్మ - ఉపాకర్మయనగా వేదాధ్యయనము ఆరంభించుట. ఉత్తరాయణములో తండ్రి కుమారుడికి ఉపనయన సంస్కారం జరిపించి సంధ్యావందనాది నిత్యానుష్ఠానములు నేర్పి, సద్గురువును నిశ్చయించి తన కుమారుడిని వేదాధ్యయన నిమిత్తం గురువుదగ్గరకు పంపగా ఆ గురువుగారు శిష్యుడిని స్వీకరించి, అగ్నిసాక్షిగా సంస్కరించి, స్వశాఖ (వేదశాఖ) యందలి కాండర్షులకు తర్పణ- హవనాదులు గావించిజేయు వేదాధ్యయనారంభ సంస్కారము.

సూ: **శ్రావణ్యాం పౌర్ణమాస్యాం అధ్యాయముపాకృత్య, మాసం ప్రదోషేనాధీయీత.** ఆ.ధ.సూ. 1-9-1

## సంస్కార సామగ్రి

| | | | |
|---|---|---|---|
| పసుపు | - 50 గ్రా. | ఇత్తడి గిన్నెలు (చిన్నవి) / మట్టిమూకుళ్లు | - 3 |
| కుంకుమ | - 50 గ్రా. | ఆవు నెయ్యి | - అర కిలో |
| వక్కలు | - 50 గ్రా. | దర్భలు | - 1 కట్ట |
| బెల్లం | - కొద్దిగా | దీపారాధన సామగ్రి (వత్తులు, ప్రమిదలు, నూనె, అగ్గిపెట్టె) | |
| అగర్ బత్తీలు | - 1 పేకెట్ | ఆచమన పాత్రలు (గురు- శిష్యులందరికీ) | |
| మంచి గంధం | - కొద్దిగా | పీటలు — 3, పళ్లెములు- 2, గ్లాసులు/ మట్టి ముంతలు- 4 | |
| కర్పూరం/ ముద్దకర్పూరం | - 100 గ్రా. | గంట, హారతి | |
| బియ్యం | - 3 కిలోలు | విడిపూలు, గరిక | - కొద్దిగా |
| జంట తువ్వాళ్లు | - 1 | బియ్యం పిండి | - కొద్దిగా |
| తెల్ల తువ్వాళ్లు | - 1 | ఇటుకలు 21, ఇసుక / హవన కుండము | |
| తమలపాకులు | - 20 | సమిధలు | - 10 కట్టలు |
| అరటి పళ్లు | - 1 డజన్ | యజ్ఞోపవీతములు (**హవన-దాన-ధారణలకి ఒక శిష్యునికి**) | - 3 |

★★గురువుగారికి నూతన వస్త్రాదులు★★

★★★★ ముందుగా ఆచార్య- శిష్యులు క్షురకర్మ చేసుకొని, నదీస్నానము చేయవలెను. ★★★★

★★★★తండ్రే ఆచార్యుడైనచో ఆయనే కుమారుడిని శిష్యునిగా సంస్కరింపవలెను.★★★★